



Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS
irspublications12@gmail.com




శనివారం 20 సెప్టెంబర్ 2025 | చిత్తూరు | సంపుటి: 01 - సంచిక : 106 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## సత్యసాయి పుట్టపర్తి జిల్లాలో...

# పరిశ్రమలు ఏర్పాటు చేయండి

### అసెంబ్లీలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి




**పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19:** ఉమ్మడి అనంతపురం జిల్లా పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో అనుకూలమైన ప్రాంతమని ఈ ప్రాంతంలో అందుకు అవసరమైన తగినన్ని భూములు ఉన్నాయని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు,అనంతపురం ,సత్యసాయి ఉమ్మడి జిల్లా కర్ణాటక రాజధాని బెంగళూరుకు మరి ముఖ్యంగా అంతర్జాతీయ విమానాశ్రయానికి అత్యంత సమీపంలో ఉండడం వల్ల ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటుకు అనువైన ప్రాంతమని పుట్టపర్తి ఎమ్మెల్యేపల్లె సింధూర రెడ్డి శుక్రవారం శాసనసభలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో పరిశ్రమల ఏర్పాటు పై ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గం లోని కప్పల బండ పంచాయతీలో ఏపీఐఐసీ ద్వారా 2017 లో ఎకరా 11.74 లక్షల తో 104. 64 ఎకరాలను అప్పటి టిడిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో అప్పటి మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక చొరవతో పరిశ్రమలు ఏర్పాటుకు భూముల సేకరించారు. పుట్టపర్తి మండలం కప్పల బండ పంచాయతీలో సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు కోసం ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేశారు , ఇందులో ఎన్ని పరిశ్రమలు నెలకొల్పారు, ఎంతమందికి అనుమతులు ఇచ్చారు, ఇంకా ఎంత మిగులు భూమి ఉందో తెలపాలని ప్రభుత్వం ద్వారా సంబంధిత పరిశ్రమల శాఖ మంత్రి వెల్లడించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. అదేవిధంగా పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్న ఎస్సీ ఎస్టీ వర్గాలతో పాటు ప్రత్యేకంగా మహిళలకు ప్రభుత్వం ద్వారా పరిశ్రమలకు రాయితీలు మరియు విద్యుత్ రాయితీ వంటి సౌకర్యం కల్పించే అవకాశాలు ఉన్నాయా అని అడిగారు,వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా 2008 నుంచి 2009 మధ్యకాలంలో పుట్టపర్తి నియోజకవర్గం లోని అమడ గూరు ప్రాంతంలో లక్ష కోట్లతో 65 వేల ఎకరాలలో సుమారు 60 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా సైన్స్ సిటీ ఏర్పాటు చేస్తామని ఆనాటి ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చి ఏపీఐఐసీ ద్వారా సుమారు 402 ఎకరాలు ప్రభుత్వం ద్వారా సేకరించడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు ఏపీఐఐసీ ద్వారా సేకరించిన భూములతో పాటు ప్రైవేట్ పరంగా ఎంతో అనుకూలమైన భూములు చౌక ధరకు లభించే అవకాశం ఉందని ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రిని కోరు తున్నానన్నారు,బెంగళూరుకు అత్యంత దగ్గరగా ఉండడంతోపాటు మిగతా ప్రాంతాల కంటే ఈ ప్రాంతంలో తక్కువ ధరకే భూములు లభించే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో ప్రభుత్వం ద్వారా మెగా సోలార్ ప్రాజెక్టు ఏమైనా నెలకొల్పే అవకాశాలు ఉన్నాయా ?అని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో ప్రభుత్వం ద్వారా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రిని ప్రత్యేకంగా కోరారు.



## ఇద్దరు అంతర్రాష్ట్ర

# దొంగల అరెస్టు

- నకిలీ నోట్లు, రూ.35 లక్షలు విలువ చేసే 304 గ్రా.. బంగారు ఆభరణాలను స్వాధీనం
- అభినందించిన జిల్లా ఎస్పీ

**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19:** ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలు అరెస్టు చేసి వారి నుండి రూ .35 లక్షల 304 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 35,500 వేల నగదు, నకిలీ 500 నోట్లు ప్రింటర్, 2 బైకులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం అనంతపురం పోలీస్ కాన్ఫరెన్స్ హాలు లో నిర్వహించిన మీడియా సమావేశంలో అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఈ కేసుల వివరాలను తెలిపారు. అనంతపురం జిల్లా కంబదూరు మండల కేంద్రం, పాత ఎస్.సి కాలనీకి చెందిన ఎం.జశ్వంత్ అలియాస్ జస్వంత్ అలియాస్ రాజు అలియాస్ గుండు (25), కంబదూరు మండల కేంద్రం చెక్ పోస్ట్ సమీపంలోని ఆర్డీటీ కాలనీకి చెందిన కంబదూరు భోగం రాజు అలియాస్ షాలేము రాజు అలియాస్ - మిగతా 2లో..



## వైసీపీ హయాంలోనే విద్య, వైద్యానికి పెద్దపీట

### భారీగా చలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్

**పెనుకొండ, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19 :** మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రవేటికరణకు నిరసనగా విద్యార్థి, యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఛలో మెడికల్ కాలేజ్ కార్యక్రమ భాగంగా శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం లో ప్రభుత్వం మెడికల్ కాలేజీ దగ్గర వాస్తవ పరిస్థితులను ఎండగట్టారు, సత్య సాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్, అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా,జడ్పీ - మిగతా 2లో..


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


## రాజంపేట నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి

# నిబద్ధతతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**రాజంపేట, సూర్య వాస్తవం సెప్టెంబర్ 19:** రాజంపేట నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు మరియు సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎమ్మార్వోలు ఎంపీడీవోలు వివిధ శాఖల మండల స్థాయి సిబ్బంది తదితరులతో రెవెన్యూ, వ్యవసాయం ఉద్యానవనం, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రాజంపేట నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశాన్ని ప్రారంభించిన రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన... రాజంపేట నియోజకవర్గానికి సంబంధించిన వివిధ అంశాలను జిల్లా కలెక్టర్కు వివరించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పరిపాలనలో సమస్య వచ్చిన తర్వాత దానిపై స్పందించడం కాకుండా ప్రో యాక్టివ్ గా ఉండాలని, సమస్య రాకముందే సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా పాలన సాగాలని పేర్కొన్నారు. రాజంపేట మున్సిపాలిటీకి సంబంధించి డ్రైనేజీ వ్యవస్థ చెత్త సేకరణ ప్రజారోగ్య సిబ్బంది తదితర అంశాలపై రాజంపేట మున్సిపల్ కమిషనర్ తో వివిధ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరా పై దృష్టి సారించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లను, శానిటేషన్ సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించుకొని సురక్షితమైన నీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయంపై సమీక్షిస్తూ రాజంపేట నియోజకవర్గం లో పండిస్తున్న వివిధ రకాల పంటలు వాటి విస్తీర్ణత దృష్టి సారించాల్సిన అంశాలపై వ్యవసాయ శాఖ అధికారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యానవన శాఖ గురించి సమీక్షిస్తూ నియోజకవర్గంలో ఎక్కువగా పండిస్తున్న మామిడి అరటి పంటలపై వివరాలు అడిగి ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలు మరియు ఇతర సమస్యలపై వివరాలను ఉద్యానవన - మిగతా 2లో..

## సత్యసాయి పుట్టపర్తి జిల్లాలో...
# పరిశ్రమలు ఏర్పాటుకు చేయండి

(మొదటిపేజీ తరువాయి)

శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పశుసంవర్ధక శాఖ పై సమీక్షిస్తూ నియోజకవర్గంలో పశుసంపద వాటికి వ్యాక్సినేషన్ కార్యక్రమం సరిగా జరుగుతోందా లేదా వంటి అంశాలను పశుసంవర్ధక శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. రహదారులు మరియు భవనాలు శాఖలో పెండింగ్ పనులపై వివిధ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రహదారులు మరియు భవనాల శాఖ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలు సమన్వయంతో పనిచేసి రాష్ట్రస్థాయి రహదారులు జాతీయ రహదారులతో కలిసేలా ప్రణాళికల రూపొందించుకొని ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మరియు ఐసిడిఎస్ శాఖలవారు సమన్వయంతో పని చేయాలన్నారు. అదనపు పీహెచ్సీలు అవసరమైన చోట నివేదికలను తయారు చేసే వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలన్నారు. విద్యాశాఖ పై సమీక్షిస్తూ నియోజకవర్గంలో ఏ ఏ పాఠశాలల్లో ఏ సబ్జెక్టులలో విద్యార్థుల నైపుణ్యత తక్కువగా ఉంది ఎందుకు తక్కువగా ఉంది వంటి ప్రశ్నలు విద్యాశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. స్త్రీ శక్తి పథకంలో బస్సులలో ఆకుపన్సి రేషియో తదితర అంశాలపై ఆర్టీసీ శాఖ అధికారిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. హౌసింగ్ శాఖపై సమీక్షిస్తూ స్టేజ్ కన్వర్షన్, లేఔట్లలో నిర్మాణాలు పూర్తి కాకపోవడానికి కారణాలు తదితర అంశాలను హౌసింగ్ శాఖ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ నీటి సరఫరాపై సమీక్షిస్తూ ప్రస్తుతం చేపడుతున్న వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుపై వివిధ వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ శాఖపై సమీక్షిస్తూ ప్రధానమంత్రి కుసుం మరియు ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాలపై వివిధ అంశాలను అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణ పై దృష్టి సారించాలని అని మండలాల ఎంపీడీవోలను ఆదేశించారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ మండలాలలో దృష్టి సారించాల్సిన అంశాల గురించి చెప్పాలని ఎంపీడీవోలను అడగగా సంబంధిత మండలాల ఎంపీడీవోలు వివిధ అంశాలను జిల్లా కలెక్టర్కు వివరించారు. ఈ సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, పాల్గొన్నారు.



## ఇద్దరు అంతర్రాష్ట్ర
# దొంగల అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

షాలెమ్ (21) మంచి స్నేహితులు. క్రికెట్ బెట్టింగ్, పేకాట, తదితర వ్యసనాలకు ఆలవాటుపడి అప్పులు చేశారు. ఈ అప్పులు తీర్చడానికి, వ్యసనాలకు సులువుగా డబ్బులు సంపాదించాలని భావించారు. చైన్ స్నాచింగులు నకిలీ నోట్ల తయారీ, చలామణి కి వ్యూహరచన చేసుకున్నారు.ఇద్దరు జంటగా శివారు ప్రాంతాలు, జన సంచారం లేని ప్రదేశాలలో మహిళలను టార్గెట్ చేసి చైన్ స్నాచింగుల కు పాల్పడ్డారు. ఈ ఇద్దరు ద్విచక్ర వాహనంపై వెళ్లి అనంతపురం, పుట్లూరు, నార్పల, ఉరవకొండ, తాడిపత్రి పట్టణం చుట్టుప్రక్కల గ్రామాలు, కడప జిల్లా సింహాద్రిపురం మండలం తదితర ప్రాంతాల్లో చైన్ స్నాచింగులకు పాల్పడ్డారు. గత రెండేళ్లలో వీరిద్దరూ 12 చైన్ స్నాచింగులకు పాల్పడ్డారు. అనంతపురం నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ -1, నార్పల-2, ఉరవకొండ-1, తాడిపత్రి-3, తాడిపత్రి రూరల్ - 1, అనంతపురం రూరల్ - 1, పుట్లూరు-2, కడప జిల్లా సింహాద్రిపురం పోలీసు స్టేషన్ పరిధిలో ఒకటి %% మొత్తం 12 చైన్ స్నాచింగులు చేయగా ఈ మొత్తం కేసుల్లో పోలీసులు రికవరీ చేశారని తెలిపారు.

**దొంగనోట్ల తయారీ, చెలామణి :**
ఆయాచితంగా డబ్బు సంపాదించాలనే దురాశతో దొంగనోట్ల తయారీ చేసి చెలామణి చేసేందుకు పన్నాగం పన్నారు. కలర్ ప్రింటర్ ద్వారా నకిలీ నోట్లు తయారు చేయడం మొదలెట్టారు. లాంగ్ నోట్ బుక్ లలోని వైట్ పేపర్లు తీసుకుని వాటిల్లో ఒరిజినల్ కరెన్సీ నోట్లను జిరాక్స్ చేసి చెలామణి చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. దొంగనోట్ల తయారీ, చెలామణి గుట్టు ఆదిలోనే రట్టయ్యింది.

**ఈ ముఠాలోని జశ్వంత్ పై ఇదివరకే ఆంధ్ర, కర్నాటకలలో 06 కేసులు:** ఈ ముఠాలో జశ్వంత్ కీలక నిందితుడు. ఇతనిపై ఇదివరకే 06 కేసులు ఉన్నాయి. గత నాలుగు సంవత్సరాల నుండీ కర్నాటక రాష్ట్రం పావగడ, అనంతపురము జిల్లా కళ్యాణదుర్గం, కంబదూరు ప్రాంతాలలో వాహనాల దొంగతనము, ఇంట్లో దొంగతనాలు, రాబరీ మరియు చైన్ స్నాచింగ్ లు చేశాడు. 2021 సంవత్సరంలో కర్నాటక రాష్ట్రం పావగడలో -2 మరియు వై ఎన్ హొసకోటలో ఒకటి...2023 లో జిల్లాలోని కళ్యాణదుర్గంలో ఒకటి... 2024 లో కంబదూరు పోలీసు స్టేషన్లో 2 కేసులు ఇతనిపై నమోదయ్యాయి.

**అరెస్టు ఇలా :** జిల్లాలో చైన్ స్నాచర్లపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా వేశారు. పుట్లూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ అయిన పి.సత్యబాబు, అనంతపురము సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు శేషగిరి, జయపాల్ రెడ్డి, వలి బాషు, ఎస్ ఐ రాజశేఖర్ రెడ్డి మరియు సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్లు మల్లికార్జున, చంద్ర శేఖర్, తిరుమలేశు, శ్రీధర్ ఫణి, వెంగప్ప, మక్బుల్, కిరణ్, రఘునాథ రెడ్డి, వేణుగోపాల్, భాస్కర్, మధు మరియు కానిస్టేబుల్ రంజిత్ కుమార్, బాలకృష్ణ, జయరామ్, ఆసిఫ్, దాస్ మరియు పుట్లూరు పోలీసు స్టేషన్ సిబ్బంది .అనీష్ బాష, హోమ్ గార్డ్సు నూరుళ్ళ, అబ్దుల్ రహిమాన్ మరియు రమేశ్, నరేశ్ కుమార్, శివశంకర్, అల్తాఫ్ లు ప్రత్యేక బృందంగా ఏర్పడి రాబడిన సమాచారంతో వీరిని పుట్లూరు మండలం శెనగల గూడూరు గ్రామ సమీపంలో స్పీడ్ బ్రేకర్ వద్ద శుక్రవారం నాడు పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఈ పోలీసు బృందాలకు రివార్డ్ లు ఇచ్చి అభినందించారు.



## మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణపై వైసీపీ ఆగ్రహం

**మదనపల్లి - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి పేదల పట్ల మమకారంతో మదనపల్లిలో ప్రభుత్వ ఆధీనంలో మెడికల్ కాలేజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కానీ సీఎం చంద్రబాబు నాయుడు, వైసిపి పైన కోపంతో పేదలపై కక్ష గట్టి ఈ కాలేజ్ను ప్రయివేటీకరిస్తున్నారు. అని మదనపల్లి వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ మండిపడ్డారు. శుక్రవారం ఆరోగ్యవరం వద్ద నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజ్ భవనాలను వైసిపి నేతలు, కార్యకర్తలతో కలిసి పరిశీలించిన ఆయన 'ఛలో మెడికల్ కాలేజ్' కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం మాట్లాడుతూ. పేదలకు ఉచిత వైద్యం అందకుండా చేయడమే ఈ ప్రభుత్వ ఉద్దేశమని తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రజావ్యతిరేక విధానాలు అవలంబించే పాలకులకు నేపాల్లో జరిగిన పరిణామాలే గుణపాఠం అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్రెడ్డి, తిప్పారెడ్డి, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వైసిపి పిలుపు మేరకు అన్నమయ్య, చిత్తూరు జిల్లాల నుంచి వేలాది మంది కార్యకర్తలు తరలివచ్చి భారీ ర్యాలీ నిర్వహించారు. జాతీయ రహదారి నుంచి కాలేజ్ భవనాల వరకు నినాదాలు చేశారు. స్థానిక ప్రజలు, మహిళలు పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలోనే విద్య, వైద్యానికి పెద్దపీట

(మొదటిపేజీ తరువాయి)



చైర్మన్ బోయ గిరిజమ్మ ,రాప్తాడు నియోజకవర్గ తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య,మడకశిర సమన్వయ కర్త ఈరలకప్ప, హిందూపురం సమన్వయకర్త దీపిక, కదిరి సమన్వయకర్త మక్బూల్ ఉమ్మడి జిల్లా వైసీపీ నేతలు మహాలక్ష్మీ శ్రీనివాస్ తో పాటు ఉమ్మడి జిల్లాల్లోని వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,జిల్లా అధ్యక్షురాలు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ.. మెడికల్ కాలేజీల గురించి మాట్లాడే అర్హత మీకు ఏ కొంచెమైనా ఉందా..అని ప్రశ్నించారు,ఫేక్ వీడియోలు, ఫేక్ ఫోటోలతో ఇంకెన్ని రోజులు మీరు ఇలాంటి నీచ రాజకీయాలు చేస్తారు చంద్రబాబు అన్నారు,4 సార్లు ముఖ్యమంత్రిని అని చెప్పుకునే మీరు రాష్ట్రంలో ఒక్కటంటే ఒక్క మెడికల్ కాలేజీ అయినా తీసుకువచ్చారా అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పేదల వైద్య విద్య కలను సాకారం చేయడంతో పాటు, పేదలకు మెరుగైన సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో సుమారు రూ.8,500 కోట్లతో ఏకంగా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది వాస్తవం కాదా..అని ప్రశ్నించారు. వాటిల్లో 5 కాలేజీలను పూర్తి చేసి అందులో క్లాసులు ప్రారంభమైన మాట వాస్తవం కాదా..అన్నారు,ఈ ఐదు కాలేజీల ద్వారా 750 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చిన మాట నిజం కాదా అని, కేవలం రూ.4వేల కోట్లు కేటాయిస్తే మిగిలిన కాలేజీలు పూర్తి అయ్యే పరిస్థితి ఉన్న నేపథ్యంలో ఆ డబ్బులు కేటాయించకుండా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం కోసం మీరు పీపీపీ ఒప్పందాలకు సిద్ధం కావడం వాస్తవం కాదా అన్నారు,ప్రభుత్వ రంగంలో ప్రారంభించాల్సిన మెడికల్ కాలేజీలను మీ బినామీలకు ధారాదత్తం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. భవిష్యత్తులో రూ.లక్షల కోట్ల విలువ చేసే ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులతో సహా పప్పుబెల్లాల్లా మీ బినామీలకు కట్టబెడుతుంటే ఎవరూ ప్రశ్నించకూడదంటే ఎలా అన్నారు,మొన్నటి రోజు మంత్రిసవిత చేసిన కామెంట్స్ కు చర్చించడానికి నేను సిద్ధం అన్నారు, పెనుకొండ మెడికల్ కాలేజ్ దగ్గర ఇక్కడ ఏ పని జరగలేదంటూ సంబోధించిన మంత్రి సవితమ్మకు ఆమెకున్న రెండు కళ్ళకు వాస్తవ పరిస్థితులను చూపించడానికి కూడా నేను సిద్ధం అన్నారు,మీరు ఎన్ని గ్రాఫిక్స్ చేసి చూపించినా వాస్తవాలేంటో ప్రజలకు తెలుసన్నారు, పీపీపీ విధానం పేరుతో మీరు ఎంత దోచుకుంటున్నారో కూడా ప్రజలకు బాగా తెలుసనీ గమనిస్తున్నారన్నారు,ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రొబేషనరీ ఎస్సైలకు డ్రోన్ ఆపరేటింగ్ పై శిక్షణ

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19:** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో శుక్రవారం నాడు డ్రోన్ ఆపరేటింగ్ పై ప్రొబేషనరీ ఎస్సైలకు తర్ఫీదునిచ్చారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో విధులు నిర్వర్తిస్తున్న 19 మంది ప్రొబేషనరీ ఎస్సైలను స్థానిక డి.టి.సి ఆవరణకు రప్పించి సుశిక్షితులైన ఏ.ఆర్ పోలీసు సిబ్బంది డ్రోన్ ఆపరేటింగ్ పై శిక్షణనిచ్చారు. ముందుగా... డ్రోన్ల సేవలు పోలీసులు ఏవిధంగా వినియోగించుకోవచ్చో డ్రోన్ ఆపరేటింగ్ లో సుశిక్షితుడైన కానిస్టేబుల్ వీరేంద్రనాథ్ రెడ్డి శిక్షణలో భాగంగా వివరించారు. అనంతరం అవుట్ డోర్ శిక్షణలో భాగంగా డ్రోన్లు ఎలా ఆపరేట్ చేయాలి, ఏలాంటి సందర్భాలలో డ్రోన్ ఎగురవేయవచ్చో ప్రాక్టికల్ గా చూయిస్తూ తర్ఫీదునిచ్చారు. డ్రోన్ సాంకేతికతను వినియోగించుకుని నేర



నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి మరియు శాంతి



భద్రతల పర్యవేక్షణలో ఎలా వాడవచ్చో శిక్షణ ఇచ్చారు.

# జిల్లాలో స్వచ్ఛఆంధ్ర- స్వర్ణాంధ్ర పటిష్టంగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19:** జిల్లాలో మూడవ శనివారం చేపట్టే స్వచ్ఛఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించి విజయవంతం చేయాలని... గ్రీన్ సత్యసాయి జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్స్, మండల స్పెషల్ ఆఫీసర్లు, తహశీల్దార్ లు, ఎంపిడివోలు, సంబంధిత అధికారులతో స్వచ్ఛఆంధ్ర- స్వర్ణాంధ్ర, సీజనల్ వ్యాధులు, చెత్త సేకరణ, హౌస్ హోల్డ్ సర్వీసెస్, బయోమెట్రిక్ హాజరు, వ్యవసాయం తదితర అంశాలపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పారిశుద్ధ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి, విరివిగా మొక్కలు నాటాలని, పచ్చదనం లాభాల గురించి తెలపాలన్నారు. స్వచ్ఛఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన పెంచేలా ర్యాలీలునిర్వహించాలన్నారు. విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసి మెయింటెనెన్స్ బాధ్యత ఇవ్వాలని చెప్పారు. క్షేత్ర



స్థాయిలో మండల అధికారులు అందరూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమానికి తప్పక హాజరుకావాలని చెప్పారు. జిల్లాలో విరివిగా మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించాలని అన్నారు. పది లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా ముందుకెళ్లాలని అన్నారు. ప్రజా ప్రతినిధులను, అధికారులను, స్వచ్ఛంద సంస్థలను, ప్రజలను, భాగస్వామ్యం చేసి పచ్చదనం పెంపునకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమంలో తప్పక ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరణ చేయాలన్నారు. ఇందులో ప్రజల నుండి మంచి స్పందన వచ్చే విధంగా ఉండాలని అన్నారు.జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏయే ప్రాంతాల్లో ఎక్కువగా వ్యాధులు ఉన్నాయో నివేదికలు పంపాలని చెప్పారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు,
ప్రభుత్వ సేవలలో ఉద్యోగులు ప్రతి అంశంలోనూ వ్యక్తిగత శ్రద్ధ వహించి సేవలందించాలని చెప్పారు. వందశాతం మేర ప్రజల నుండి సంతృప్తి స్థాయి పెంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క పారామీటర్స్ లో ముందుండాలని అన్నారు. ప్రజల అర్జీలను వేగవంతంగా పరిష్కరించేందుకు, అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమాధానం ఇవ్వాలని అన్నారు. హౌస్ హోల్డ్ సర్వీసెస్ అంశములో నాణ్యతగా పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు. తప్పులు లేని వివరాలు ఇవ్వాలన్నారు. బయోమెట్రిక్ హాజరు శాతాన్ని పెంచాలన్నారు.
ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, సిపిఓ విజయ్ కుమార్, డిపిఓ సమత, జిఎస్డబ్ల్యూఎస్ నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్, అటవీ శాఖ అధికారి చక్రపాణి, డి ఆర్ డి ఎ పి డి నరసయ్య, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ విజయేంద్ర ప్రసాద్ తదితర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు యువకుడి మృతి

◆కలిపేడు పంచాయతీ పరిధిలోని గంగమ్మ కట్టలో విషాదం



నాయుడుపేట, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19: తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం కాపులూరు గ్రామంలో శుక్రవారం సాయంత్రం గంగమ్మ కట్ట వద్ద సంభవించిన పిడుగుపాటు ఒక ఓ కుటుంబంలో విషాదం . సాయంత్రం 4 గంటల సమయంలో ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షంలో బయటకు వెళ్లిన అద్దురు శివయ్య. (22) దురదృష్టవశాత్తూ పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన సంఘటన వెలుగులోకి వచ్చింది. అద్దూరు శివయ్య కుటుంబానికి ఏకైక ఆధారమైన ఆయన మరణవార్త గ్రామమంతా శోకసంద్రంలో ముంచేసింది. భార్య, చిన్నారుల విలాపాలు హృదయాలను పిండివేసేలా మారాయి. కన్నీళ్లతో మునిగిపోయిన ఆ కుటుంబం పరిస్థితి చూసిన వారి హృదయాలను కదిపి వేసింది.గ్రామస్థులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రకృతి ఆగ్రహం కాపులూరులో అమాయక ప్రాణాన్ని బలిగొనడంతో, గ్రామం మొత్తం దుఃఖంలో మునిగిపోయింది.ఆకాశం దయ చూపకపోవడంతో ఒక కుటుంబం శాశ్వత చీకటిలో మిగిలిపోయింది. నాయుడుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళలు, బాలికలపై అత్యాచారాలకు పాల్పడితే కఠిన చర్యలు

◆13 మంది నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చిన డీఎస్పీ



పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19: మైనర్ బాలికలు, మహిళలు పై లైంగిక వేధింపులు అత్యాచారాలు కిడ్నాప్ లతోపాటు పలు హత్యలకు పాల్పడినటువంటి నేరస్తులకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్లో 13 మంది నేరస్తులను పుట్టపర్తి డీఎస్పీ విజయ్ కుమార్, రూరల్ సీఐ సురేష్ ,ఎస్ ఐ లింగన్నలు, వారిని స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. వీరి కదలికలపై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుందని, ఎక్కడైనా బాలికలు, మహిళలపై అత్యాచారాలు, నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు,ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రౌడీషీటర్స్ ట్రబుల్ మాంగర్స్ పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టామని , ఎవరైనా గ్రామాలలో అల్లర్లు గొడవలు సృష్టించాలని చూస్తే, అటువంటి వారిపై పోలీస్ శాఖ పరంగా కఠినంగా వ్యవహరిస్తామని డిఎస్పి సూచించారు.

## రెండో రోజుకు గ్రామ రెవెన్యూ సహాయకుల నిరసన




గుత్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19: గుత్తి తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా శుక్రవారం గ్రామ రెవెన్యూ సహాయకు లు రెండో రోజు మోకాల మీద నిలబడి నిరసన చేపట్టారు. ఈసందర్భంగా విఆర్ఎ సంఘ అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ వీఆర్ ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, అర్హులైన వీఆర్ఏలకు వీఆర్వో వాచ్మెన్ అటెండర్, డ్రైవర్లకు పదోన్నతులు కల్పించాలని,నామిని విఆర్ ఏలను క్రమబద్ధీకరించాలని, వయస్సుతో సంబంధం లేకుండా చనిపోయిన కుటుం బానికి ఉద్యోగం కల్పించాలని, రీ సర్వేలో పాల్గొంటున్న వారికి టిఏ, డిఏ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల అధ్యక్షులు సుధాకర్,ఉపాధ్యక్షులు పెద్దన్న, సలహా అధ్యక్షులు నారాయణ స్వామి, క్రమశిక్షణ అధ్యక్షులు సుధాకర్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలి : సీడీపీవో రాధిక



కదిరి, సూర్య వాస్తవం సెప్టెంబర్ 19: ప్రజలు ఆరోగ్యాలపై అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సీడీపీవో రాధిక పేర్కొన్నారు శుక్రవారం కదిరి మండలం మొట్టుకుపల్లి సచివాలయం స్కూల్ దగ్గర స్వస్థ్ నారీ – స్వశక్త్ పరివార్. అభియాన్.. కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిడిపిఓ రాధిక గారు, సి హెచ్ ఓ, హెల్త్ సూపర్వైజర్, డాక్టర్ వినోద్ , అంగన్వాడి కార్యకర్తలు, ఆశా లు హాజరయ్యారు ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు వారి వారి ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు గర్భవతులు బాలింతలు మంచి పౌష్టికాహార ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గర్భవతులకు బాలింతలకు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రత్యేకించి మహిళలకు సంభవించే వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.

## డాక్టర్‌ను వేధించిన యుకుడి అరెస్ట్




అనంతపురం క్రైం, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19: అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో హౌస్ సర్జన్గా పనిచేస్తున్న లేడీ డాక్టర్ను ప్రేమించమని వెంటపడి వేధించిన మోహన్ సాయి (27)ను పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు.ఆసుపత్రి సూపరింటెండ్ డాక్టర్ కే ఎల్ సుబ్రమణ్యం ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు. మోహన్ సాయి బీకాం చదివి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నట్లు పోలీసులు తెలియజేశారు.

# విద్యార్థుల సృజనాత్మకతకు వేదిక ఇన్‌స్పైర్ మనక్

### నామినేషన్స్ నమోదును వెంటనే పూర్తి చేయాలి - జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రమణ్యం

అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19: విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే నూతన ఆవిష్కరణల పోటీలాకు సంబంధించి ఇన్‌స్పైర్ మనక్ నామినేషన్ లను శనివారం సాయంత్రంలోపు పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం ప్రధానోపాధ్యాయులకు, సైన్స్ ఉపాధ్యాయులకు సూచించారు. రాయచోటి పట్టణంలోని డైట్ కళాశాల నందు ఏర్పాటుచేసిన ఇన్‌స్పైర్ హెల్ప్ డెస్క్‌ను ఆయన శుక్రవారం మధ్యాహ్నం సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ దసరా సెలవులు వస్తున్నందువలన జిల్లాలోని అన్ని పెండింగ్ పాఠశాలలు శనివారం సాయంత్రము లోపు విద్యార్థులతో ఆన్లైన్లో నామినేషన్ల సమర్పించాలన్నారు. అలా చేయని వారు సెలవులలో జిల్లా విద్యాశాఖ కార్యాలయమునకు వచ్చి నామినేషన్లు సమర్పించాల్సి వస్తుందని తెలిపారు. ఇది కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక మండలి మరియు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం అని అన్నారు. 6-12 తరగతులు చదువుతున్న విద్యార్థులలో దాగి ఉన్న అన్వేషణాత్మక ఆలోచనలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలన్నీ ఇప్పటివరకు నామినేషన్లు పూర్తి చేశాయని,ప్రైవేటు యాజమాన్య పాఠశాలలో కొన్ని మిగిలి ఉన్నాయని ఆ పాఠశాలలు కూడా శనివారం సాయంత్రం లోపు ఇన్స్పైర్ నామినేషన్ల నమోదును పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ ఇన్చార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, సైన్స్ రిసోర్స్ పర్సన్ రంజిత్ నాయక్ పాల్గొన్నారు.











# మదనపల్లిలో భర్తను హత్య చేసిన భార్య

మదనపల్లె, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19: అన్నమయ్య జిల్లా మదనపల్లెలో భర్తను భార్య దారుణంగా హత్యచేసి, బి కొత్తకోటకు తీసుకెళ్లి పాతి పెట్టింది. తీవ్ర కలకలంరేపే ఘటన శుక్రవారం వెలుగు చూసినట్లు మదనపల్లె 2వ పట్టణ సీఐ రాజారెడ్డి తెలిపారు. ఆ వివరాలు... స్థానిక రామారావుకాలనీలో ఉండే జరిపిటి రామన్న (40) తాగి గొడవచేస్తున్నాడని భార్య రవణమ్మ, ఆమె తమ్ముడు ఈశ్వర్ ఈ ఏడాది మార్చి12న రోకలి బండతో రమన్న ను హతమార్చారు. మృతదేహాన్ని గుట్టుగా తీసుకెళ్లి బి.కొత్తకోట సమీపంలోని హంద్రీ-నీవా కాలువలో పాతిపెట్టారు. మృతుడి తమ్ముడు ఫిర్యాదు మేరకు మొదట మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం మృతిని తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదుతో అదృశ్యమైన భార్య రవణమ్మ ఈ స్వర్ణ అదుపులోకి తీసుకొని విచారించగా హత్య కేసు ఉదంతం బయటపడింది అన్నారు. స్థానిక వైద్యుల సాయంతో శుక్రవారం స్పాట్ పీఎం చేసి కేసు నమోదు అనంతరం దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు

## ఏకొల్లులో పౌష్టికాహార మాసోత్సవం: సీడీపీవో






దొరవారిసత్రం, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19: దొర వారిసత్రం మండల పరిధిలోని ఏకొల్లు, నేలపట్టు అంగన్వాడి కేంద్రాలలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూళ్లూరుపేట సీడీపీవో వి.జ్యోతి కిరణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పౌష్టికాహారం అత్యంత ముఖ్యమని, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నందున తల్లిదండ్రులు దీన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఇంటి వద్ద కూడా పిల్లలకు పండ్లు, ఆకుకూరలు వంటి పోషక విలువలతో కూడిన ఆహారం ఇవ్వాలని చెప్పారు. అలాగే గర్భిణీలు, బాలింతలు కూడా పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని, గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనిస్తారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో గర్భిణులు, బాలింతలకు కూడా ప్రత్యేక పౌష్టికాహారం అందజేస్తున్నామని అన్నారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు ప్రతిరోజు గుడ్డు తీసుకోవాలని సీడీపీవో జ్యోతి కిరణన్ సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అంకమ్మ, అంగన్వాడి కార్యకర్తలు జానకమ్మ, లీలమ్మ, ప్రసన్న, ప్రేమాంజలి తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి



లక్కిరెడ్డిపల్లె, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19: ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రజా చైతన్య సేవా సంస్థ ప్రాజెక్టు మేనేజర్ స్వాతి ఓ ఆర్ డబ్ల్యు విజయలక్ష్మి పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ ప్రజా చైతన్య సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కమ్యూనిటీ హాస్పిటల్లో అవగాహన సదస్సు నిర్వహించారు .ఈ సందర్భంగా ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది ఎలా వ్యాపిస్తుంది ఎయిడ్స్ పై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపకుండా వారిని సమాజంలో కలిసి జీవించే విధంగా చూడాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఈ సంపూర్ణ నరసింహ తదితరులు పాల్గొన్నారు

# బాలల సంరక్షణ కేంద్రాల్లో మంచి వాతావరణం కల్పించాలి

■అనంతపురం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

అనంతపురం కలెక్టరేట్, సూర్య వాస్తవం, సెప్టెంబర్19: జిల్లాలో బాలల సంరక్షణలో భాగంగా లైసెన్స్ పొందని చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్లకు సంబంధించి తదుపరి కార్యాచరణ సిద్ధం చేసి అక్కడ వసతి పొందుతున్న పిల్లల విషయమై మంచి వాతావరణం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా స్థాయి బాలల సంరక్షణ సిఫారసుల కమిటీ సమావేశం జాయిన్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల సంరక్షణ కమిటీ మరియు పోలీసు శాఖ సమన్వయంతో పనిచేసి బాలల సంరక్షణ విషయాలలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ముఖ్యంగా లైసెన్సు పొందిన చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ లను తరచూ తనిఖీ చేయాలని అలాగే ఆ కేంద్రాలలో ఉన్న పిల్లలకు సంబంధించి పౌష్టిక ఆహారం సరఫరా, ఆరోగ్యం రక్షణ మరియు మంచి వాతావరణం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 11 చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ ఉన్నాయని ఇందులో ఉన్న పిల్లలకు సరైన ప్రేమ, ఆప్యాయత కుటుంబం లేకపోతే ఆ బాలలు సమాజంలో అసమానతలు కోల్పోయే ప్రమాదం ఉందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. అనేక కారణాలవల్ల ఈ పిల్లల సంరక్షణ బాధ్యతల విషయంలో చాలా సమస్యలు ఎదురవుతాయని దీనికి సంబంధించి బాలల సంరక్షణ కొరకు బాలల సంక్షేమ సమితి మరియు జిల్లా స్థాయి సిఫారసు కమిటీ సభ్యుల ద్వారా ప్రభుత్వ పరిధిలో ఉన్న చర్యలనుపటిష్టపరచాలన్నారు. అలాగే బాల సదనం చిల్డ్రన్స్ హోమ్ తదితర కేంద్రాల్లో ఉన్న పిల్లల విద్యా బోధనలపై కూడా ప్రత్యేక దృష్టిని సారించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ లకు ప్రొవిజినల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ మంజూరు ప్రక్రియలో ప్రభుత్వ నియమ నిబంధలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా బాలల సంరక్షణ మిషన్ అధికారి శ్రీదేవి, డీసీపీఓ మంజునాథ్, జోనల్ జస్టిస్ బోర్డ్ సభ్యులు పాల్గొన్నారు.



# రైతన్నకు అండగా కూటమి ప్రభుత్వం

పామిడి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19: గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి,గుత్తి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ గార్లదిన్నె మండలం పెనకచర్ల పెన్నార్ డాం వద్ద ఉత్తర కాలవ నుండి పామిడి మండలానికి నీటిని విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ తన కాలువ గేట్ వద్ద గంగా పూజ నిర్వహించి నీటిని విడుదల చేయడం జరిగింది,అనంతరం యువ నేత గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ 500 టిఎంసి సామర్థ్యం గల ఉత్తర కాలువకు శుక్రవారం 200 టీఎంసీల నీటిని విడుదల చేయడం జరిగిందని,తద్వారా రైతన్నలకు దాదాపుగా 30 వేల ఎకరాలకు సాగునీటిని అందించడం జరిగిందన్నారు. ఈ నీటిని ఉపయోగించుకొని రైతన్నలు అందరూ చక్కగా పంటలు పండించుకోవాలని రైతన్నకు అండగా నిలిచే ఏకైక ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం అని ఈ సందర్భంగా యువ నేత గుమ్మనూరు ఈశ్వర్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఉత్తర కాలువజిల్లా చైర్మన్ రాజా రెడ్డి, వైస్ చైర్మన్ ఓబుళపురం వెంకటేష్, ప్రభాకర్ చౌదరి, జింకల సంజీవ,సురేష్ రెడ్డి,పెరమసానిరామాంజినేయులు, రాజేష్ నాయక్, బొమ్మ మోహన్, రాజేష్ నాయక్, రమేష్ నాయక్, వడ్డే ఆనంద్, పల్లె శ్రీనివాసులు, ఓబుళయ్య, కిషోర్,మరియు పామిడి మండల మరియు పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## సోలార్ కంపెనీల పట్ల అప్రమత్తంగా ఉండండి



గాండ్లపెంట, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19: సోలార్ కంపెనీల మాయలో పడకుండా రైతులందరూ అప్రమత్తంగా ఉండాల్సిందిగా రైతు సంఘం నాయకులు సూచించారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో సోలార్ కంపెనీల మాయలో పడకండి అంటూ రైతు సంఘం నాయకులు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల రైతు సంఘం నాయకులు కేకే రాజారెడ్డి, ఖాదర్ భాషా తదితరులు మాట్లాడుతూ సోలార్ కంపెనీల మాయలో పడి రైతులు తమ భూములపై హక్కులను కోల్పోరాదని తెలియజేశారు. అదేవిధంగా రైతులకు సంవత్సరానికి ఎకరాకు కనీసం రూ.50, వేలు కౌలు ఇవ్వాలని, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి 20% కౌలు పెంచాలని, అగ్రిమెంట్ కాలపరిమితి గరిష్టంగా 10 సంవత్సరాలకు మించకుండా ఉండాలని, సోలార్ కంపెనీ రైతులను మోసం చేయకుండా ప్రభుత్వం కౌంటర్ గ్యారెంటీ ఇవ్వాలన్నారు. అంతేకాకుండా 10సంవత్సరాల తర్వాత కౌలు ఒప్పందం రద్దు చేసుకొని స్వేచ్ఛ రైతులకు తప్పకుండా ఇవ్వాలన్నారు. అదేవిధంగా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ బాబూరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు చిన్నోడు, బాబా తిరుపాల్, గంగిశెట్టి, బావాసాబ్, గోవిందు, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో ఎంకెటి రెస్టారెంట్ అండ్ బార్ ప్రారంభం




గుత్తి, సూర్య వాస్తవం సెప్టెంబర్ 19: గుత్తి అనంతపురం రోడ్డులో నూ తనంగా నిర్మితమైన ఎం.కె.టి. రెస్టారెంట్ అండ్ బార్‌ను శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు ఘనంగా ప్రారంభిం చారు. ఈ ప్రారంభోత్సవాన్ని కప్పలబండ మధుసూదన్ రెడ్డి, వలి ఆధ్వర్యంలో కోన మురళీధర్ రెడ్డి, తిరుమలేష్ రెడ్డి, శ్రీకాంత్ చౌదరి, రవితేజ నారాయణస్వామితో కలిసి ప్రారంభించారు గురువారం రాత్రి అన్ని అనుమతులు అధికారుల ద్వారా మంజూరైన వెంటనే శుక్రవారం ఈ నూతన బార్ ప్రా రంభోత్సవం జరిగింది. ఈ కార్యక్ర మానికి బాలాజీ ఫర్టిలైజర్స్ నాగే శ్వర్ రెడ్డి,శ్రీనివాస యాదవ్, బేడల వెంకట రాముడు, రవితేజ గోపాలకృష్ణ గంగరాజు, జిరాక్స్ సుబ్బారెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకటరమణ, వరదరాజులు, రంగస్వామి, రాముడు, రాంప్రసాద్, శ్రీనివాసులు యాదవ్, విజయ భాస్కర్‌లతోపాటు సన్నిహితులు, స్నేహితులు, బంధువులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

## పామిడి మోడల్ స్కూల్‌లో స్వచ్ఛ భారత్




పామిడి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19: పామిడి పట్టణంలో ఏపీ ఆదర్శ పాఠశాలలో భాగంగా విడ్స్ , సిఎఫ్ ల్ వారి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ సేవ కార్యక్రమంను ఏపీ మోడల్ స్కూల్ లో మొక్కలు నాటి పచ్చదనంపై అవగాహన కల్పించి మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పారిశుధ్య కార్మికులను సన్మానించి గౌరవించడం జరిగినది. ఎల్‌డిఎం నరేష్ కుమార్ రెడ్డి, మోడల్ స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ రమేష్ కుమార్, సిఎఫ్ల్ యోగానంద రెడ్డి,మురళీ మోహన్, తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌ను కలిసిన ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19: అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీగా నియమింపబడిన ధీరజ్ కునుబిల్లి శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్... జిల్లా నూతన ఎస్పీ ధీరజ్ కునుబిల్లిని అభినందించి, అన్నమయ్య జిల్లా శాంతిభద్రతలపై వివిధ అంశాలను చర్చించారు.

## వైద్య విద్యార్థికి మంత్రి సవితమ్మ ఆర్థిక సహాయం



పెనుకొండ, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19: పెనుకొండ మండలం లోని ఆడదాకులపల్లి గ్రామానికి చెందిన రవీంద్రనాయక్, లతాబాయిల ఇద్దరు కుమారులు సరస్వతీ పుత్రులే.. రవీంద్రనాయక్ లారీ డ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించు కుంటున్నారు. పెద్ద కుమారుడు డేనియల్ నాయక్ ఇప్పటికే వైద్య విద్యను దాతల సహాయం పొంది విద్యనభ్యసిస్తున్నాడు, ఇప్పుడు రెండో కుమారుడు సంతోష్ నాయక్ ఎంబీబీఎస్ సీటు సాధించాడు.. కళాశాల ఫీజు చెల్లిం చినా వసతి ఖర్చులు చెల్లించలేని స్థితిలో తల్లిదండ్రులుఉన్నారు, ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారికి 30,000 ఆర్థిక సహాయం అందచేసారు, ఈ సందర్భంగా పెనుకొండలోని క్యాంపు కార్యాలయం నందు వారి తల్లిదండ్రులకు ట్రస్ట్ డైరెక్టర్‌లు, నాయకులు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందచేశారు, కార్యక్రమంలో యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కేసవయ్య , సీనియర్ టిడిపి నాయకులు నారాయణ స్వామి, గుట్టురు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, కన్వీనర్ ప్రసాద్, కుపేంద్ర ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ నాగార్జున, డైరెక్టర్లు, నీరుగంటి చంద్రశేఖర్, రామాంజనేయులు, బాబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చలో మెడికల్ కాలేజీ

## పీపీపీ విధానం రద్దు చేయాలి: వైసీపీ

పత్తికొండ టౌన్ సూర్య వాస్తవం సెప్టెంబర్ 19: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెచ్చిన 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలో 10 కాలేజీలను ప్రవేట్ పరం చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఆపాలని మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే పూర్తి చేయాలని కోరుతూ చలో మెడికల్ కాలేజీ పేరుతో వైయస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఆదోనిలో జరిగిన యువత,విద్యార్థి,మహిళా సంఘాల నాయకులు ర్యాలీలో పాల్గొని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ, 1923 వ సంవత్సరం నుండి 2019 వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగంలో కేవలం 12 మెడికల్ కాలేజీలో ఉంటే జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్న ఒ హయాంలోనే ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటుకు సంకల్పించారు. మా ప్రభుత్వం వచ్చేనాటికి రాష్ట్రంలో ఉన్న మెడికల్ సీట్లు దాదాపుగా 2360 ఉన్నాయి. కొత్త కాలేజీల ద్వారా మరో 2550 మెడికల్ సీట్లు పెరిగేవి. మొత్తం 4,190 మెడికల్ సీట్లు చేరుకునేవి. మా జగనన్న హాయంలో ప్రారంభమైన మెడికల్ కార్యాల ద్వారా 800 సీట్లు భర్తీ చేసాం. జగనన్న అంకితభావంతో పనిచేశారు కాబట్టే 2023 వ సంవత్సరం సెప్టెంబర్ నెలలో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో మెడికల్ కాలేజ్ ప్రారంభించాం అని తెలియజేశారు. అదే కాకుండా గత ఎన్నికల నాటికి పాడేరు, పులివెందుల మెడికల్ కాలేజ్ నిర్మాణం కూడా పూర్తయింది అని తెలియజేశారు. కచ్చితంగా ఈ కూటమి ప్రభుత్వం ఆలంబిస్తున్న తీరను తక్షణమే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని మాజీ శాసనసభ్యులు సాయి ప్రసాద్ రెడ్డి , మాజీ ఎంపీ బుట్టా రేణుక, ఎమ్మిగనూరు వైఎస్ఆర్ పార్టీ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి గారు,జోనల్ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ మనోహరీ , కర్నూలు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు డిప్యూటీ మేయర్ రేణుక , కర్నూలు జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ సుభాష్ చంద్రబోస్ ,మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శశికళ , విద్యార్థి సంఘాల నాయకులు, యువజన,విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లా కమిటీ నాయకులు, అధ్యక్షులు, మండల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..



## స్వచ్ఛ గుత్తి .. స్వచ్ఛ ఆంధ్రను నిర్మిద్దాం



గుత్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19: గుత్తి అర్బన్ స్వచ్ఛఉత్సవం కార్యక్రమంలో భాగంగా ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆ దేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర - దోమలపై దండయాత్ర స్వ చ్ఛ గుత్తి స్వచ్ఛ ఆంధ్రను ని ర్మిద్దాం స్వచ్ఛతాహి సేవా కా ర్యక్రమాలను ప్రతి ఇంటి వా రు పాటించేలా స్వచ్ఛ ఉత్స వాలు చేపట్టినామని మున్సి పల్ కమీషనర్ బి.జబ్బార్ మియా ఈ ప్రకటన ద్వారా వెల్లడించారు. 3వ వార్డు యందలి రోఫ్ మకాన్ నుం డి కార్యక్రమం మొదలై వార్డు మొత్తం దోమలపై దండయా త్రగా మలేరియా,డెంగ్యూ వ్యాధుల నివారణ ధ్యేయం గా స్వచ్ఛతాహి సేవా కార్య క్రమాలు చేపట్టి మున్సిపల్ కమీషనర్ బి.జబ్బార్ మి యా,మున్సిపల్ అధికారులు,శానిటేషన్ సెక్రెటరీలు,వ ర్కర్స్ కూడా సేవా భావంతో చీపురు పట్టి పరిశుభ్రత కా ర్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛ ఉత్సవాలు ప్రతి వార్డు పరిధిలో జరుగుతా యి ఈ కార్యక్రమాలు సెప్టెంబ ర్ 17,2025 నుండి అక్టోబర్ 02, 2025 వరకు జరుగుచు న్నాయి. గుత్తి కోట హై స్కూ ల్ యందు ప్రత్యేక కార్యక్ర మంగా విద్యార్థులకు పరిశు భ్రతకు సంబంధించిన సూచ నలు,మార్గదర్శాలపై అవగా హన కార్యక్రమం కూడా ఏ ర్పాటు చేయడం జరిగినది. ప్రభుత్వ హాస్పిటల్ సబ్ మ లేరియా యూనిట్ ఆఫీసర్ ప్రభాకర్, హెల్త్ సెక్రెటరీలు,ఆ శా వర్కర్లు,శానిటేషన్ సెక్రెట రీలు వార్డుల యందు సీజన ల్ వ్యాధులపైతీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. వార్డు యందు కాలువలలో స్ప్రే యింగ్ చేయించడం జరిగి నది. ఈ సందర్భంగా కమీ షనర్ బి.జబ్బార్ మియా పట్టణ ప్రజలకు పిలుపుగా ప్రతి ఇంటి యందు పరిశు భ్రత మార్గదర్శకాలు పాటిం చి ఆరోగ్యముగా జీవనం సా గించి పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత గా స్వీకరిం చి స్వచ్ఛ గుత్తి గా పట్టణాన్ని పరిశు భ్రముగా ఉంచుదామ ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూబ్ భాషా,హెల్త్ అ సిస్టెంట్లు సుజాతమ్మ,నెట్టిక ల్లు,శానిటేషన్ సెక్రెటరీలు,ప్ర భుత్వ హాస్పిటల్ మలేరి యా సబ్ యూనిట్ అధికా రులు,ఆశా వర్కర్స్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది,వ ర్కర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లాపల్లి పాఠశాలలో విద్యార్థులకు డైరీల పంపిణీ

గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19: గోరంట్ల మండలంలోని మల్లాపల్లి కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర బీసీ సంక్షేమ %ఉ% చేనేత జౌళి శాఖ మంత్రి యస్. సవితమ్మ ఆదేశాల మేరకు విద్యార్థులకు డైరీలు, నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల టీ.డీ.పీ కన్వీనర్ బాలకృష్ణ చౌదరి,హస్తకళా రాష్ట్ర డైరెక్టర్ సోమశేఖర్, కొత్తపల్లి దేవా నరసింహులు, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి,మాలపల్లి మహమ్మద్, డైరెక్టర్ వెంకటరెడ్డి, నరేష్ యాదవ్, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో జడ్పీహెచ్ స్కూల్లో విద్యార్థులకు స్కూల్ డైరీ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు,ఈకార్యక్రమంలో గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## మార్కెట్ యార్డులో సంత ఏర్పాటు

లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19: లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డులో శనివారం నుంచి పశువులు కూరగాయలు సంత ఏర్పాటు చేస్తున్నట్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎండి షఫినాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మార్కెట్‌యార్డులో కూటమి నాయకులు చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా లక్కిరెడ్డిపల్లి మార్కెట్‌యార్డు చాలా అద్వానస్థితిలో ఉన్నదని దీని మెరుగుపరిచేందుకే మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తమకు బాధ్యతలు అప్ప చెప్పారని కచ్చితంగా ఈ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సంతలు ఏర్పాటు చేస్తే మార్కెట్ దిన దినానికి అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. రెండు వారాలు శనివారం, ఆదివారం సంతలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిరేవుల సొసైటీ చైర్మన్ దేవానంద రెడ్డి టిడిపి నాయకులు సుధీర్ బాబు జనార్దన్ రెడ్డి వెంకటరమణ యనమల విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.





## కర్ణాటకలో భారీ వర్షాలు: పొంగిపొర్లుతున్న పరగోడు డ్యాం

గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19 : ఎడతెరిపి లేకుండా కర్ణాటక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఎగువ ప్రాంతం నుండి చిత్రావతి నదికి నీరు చేరుతుండడంతోపాటు కర్ణాటక ప్రాంతంలోని పడగోడు డ్యాం నిండి పొంగి ప్రవహిస్తుండడంతో చిత్రావతి నదికి జలకళ సంతరించుకుంది. దీంతో రాత్రి నుండి చిత్రావతినది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈసందర్భంగా చిలమత్తూరు, గోరంట్ల, పుట్టపర్తి, బుక్కపట్నం మండలాల లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్‌తోపాటు రెవెన్యూ అధికారులు, పోలీ సులు ప్రజలను అప్రమత్తం చేశారు,గోరంట్ల చిత్రావతి నది పొంగి ప్రవహిస్తుండడంతో కోనేరు పూర్తిగా నిండి,గంగమ్మ దేవాలయం సగంపైగా నిండి నది ప్రవహిస్తోంది. దీంతో చిత్రావతి నదిని తిలకించేందుకు ప్రజలు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అయితే చిత్రావతినది పరివాహక ప్రాంతంలో వ్యవసాయ పంటలు సాగు చేస్తున్న రైతులు నీటి ప్రవాహం తగ్గేంతవరకు వెళ్ళరాదని రైతులు జాగ్రత్తలు పాటించాలని అధికారులు హెచ్చరికలు చేశారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19: పుష్కలమైన పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ అయ్యగారి రజిత అన్నారు. కొత్తచెరువు మండలం మరకుంటపల్లిలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పోషణ్ మాహ్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గర్భిణులు, బాలింతలు శిశువులు తీసుకోవాల్సిన పోస్టికాహారం గురించి తెలిపారు. అందుబాటులో కారు చౌకగా దొరికే పండ్లు, కూరగాయల గురించి ఆమె చక్కగా వివరించారు. పాలు, గుడ్లు విరివిగా తీసుకోవాలని సూచించారు. అప్పుడే పుట్టిన బిడ్డ సహా తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటారని స్పష్టం చేశారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను వివరించారు. అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తయ్యాకే పెళ్లి చేయాలని, లేకపోతే అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. అంతకు ముందు కుటుంబంలోని భార్య, పిల్లలకు మంచి పౌష్టికాహారం అందిస్తామని తండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అమ్మ పేరుతో ఒక మొక్క చొప్పున నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాద్రి, ఉమాదేవి, అంగన్వాడీ వర్కర్లు శ్రావణి, సరోజ, ఆశా కార్యకర్త చంద్రకళ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ని కలిసిన డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్

డోన్, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19: కర్నూలు జిల్లా నూతన కలెక్టర్‌ని శుక్రవారం రోజున ఉమ్మడి కర్నూలు జిల్లా డి.సి.ఎం.ఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మేనేజర్ రాజేష్ తదితరులు కలవడం జరిగింది.



Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## జిల్లాలో కొత్త ఈ-పాస్ యంత్రాల పంపిణీ ప్రారంభం

### - జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



**పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19:** రాష్ట్ర ప్రభుత్వ పౌర సరఫరాల శాఖ ద్వారా జిల్లాకు సంబంధించి మంజూరు చేసిన 1367 కొత్త ఈ-పాస్ యంత్రాలను శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ లాంఛనంగా డీలర్లకు యంత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల మేరకు డివిజన్ వారీగా షెడ్యూల్ ప్రకటించి, పాత యంత్రాలను తిరిగి స్వీకరించి వాటికి కొత్త ఈ-పాస్ యంత్రాలను అనుసంధానం చేశా మన్నారు. ఇందుకు సంబంధించి గత రెండు రోజులుగా మండలాల వారీగా ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో భాగంగా కొత్త యంత్రాల్లోని సౌకర్యాలను అధికారులచే డీలర్లకు వివరించారు. కొత్త ఈ-పాస్ యంత్రాల ద్వారా కార్డు దారుడి కళ్ళు స్కాన్ చేసి, స్మార్ట్ కార్డు స్వైప్ చేసి,లేదా వేలిముద్రల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేయవచ్చన్నారు. ఈ ఆధునిక సదుపాయాల వల్ల ఫెయిల్యూర్ కేసులు గణనీయంగా తగ్గడం తోపాటు రేషన్ సరుకులు వేగంగా, సులభంగా అందజేయగలుగుతున్నారని తెలిపారు, ఇకపై సెప్టెంబర్ 26వ తేదీ నుండి 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు మరియు వికలాంగులకు రేషన్ సరుకులు అంద జేయడముతో జిల్లా వ్యాప్తంగా 1367 చౌక ధరల దుకాణాలలో ఈ-పాస్ యంత్రాల వినియోగం అధికారికంగా ప్రారంభం కానుందని ఆయన పేర్కొన్నారు.

## 23 న మడకశిర లో మెగా జాబ్ మేళా

### - జాబ్ మేళా పోస్టర్లను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ శామ్ ప్రసాద్



**పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23, 2025 వ తేదీన మంగళవారం ఉదయం 9-00 గంటలకు మడకశిర లోని ఎస్ వై టీ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, మడకశిర, దాదాపు 11 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని,నిరుద్యోగ యువతీ , యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు, ఈ మెగా జాబ్ మేళా లో 11 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొను చున్నాయని , వాటి ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు, మెగా జాబ్ మేళాలో హెచ్ 1, హెచ్ వన్ సొల్యూషన్ క్రెడిట్ ఎస్ఎస్ డ్రోగో డోన్స్, పీపుల్ నాక్స్ యాక్ట్ టాటా ఎలక్ట్రానిక్స్ డి ఎస్ ఎస్ సి కే ఐ ఎం ఎల్, ఎల్ ఎం ఎస్ డాక్టర్ రెడ్డి హుండాయ్ మొబైస్ , లాంటి 11 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనను న్నాయన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ, ఎం ఫార్మసీ, నర్సింగ్ / ఎనీ డిగ్రీ , ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులుఅర్హులని,ఈమెగా జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 వేల నుండి 25 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు.ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు , 9966682246, ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు https://naipunyam.ap.gov.in/user-registration లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు.

## గోరంట్ల ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా నరేష్ కృష్ణ

**గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19:** గోరంట్ల మండల ఇన్చార్జ్ ఎంపీడీవో గా నరేష్ కృష్ణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు, ఎంపీడీఓ గా విధులు నిర్వహిస్తున్న ఎంపీడీఓ నరేంద్ర కుమార్ కు డీడీఓ గా పదోన్నతి పై డోన్ కు బదిలీ కావడంతో పెనుకొండ ఎంపీడీవో నరేష్ క్రిష్ణ కు గోరంట్ల ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు,దీంతో ఆయన బాధ్యతలు చేపట్టారు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ఆయనకు ఘనంగా సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు.



## బోయి భీమన్న 114వ జయంతి వేడుకలు



**గుత్తి సూర్య వాస్తవం సెప్టెంబర్ 19:** గుత్తి పట్టణంలో ని ఫుట్బాల్ గ్రౌం డ్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో పెన్షనర్స్ అ సోసియేషన్ ప్రెసిడెంట్ అబూబా కర్,ట్రెజరర్ జెన్నే కుల్లాయి బాబు ఆధ్వర్యంలో సుప్రసిద్ధ కవి డాక్టర్. బోయి భీమన్న 114వ జ యంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించా రు.ముందుగా డాక్టర్ బోయి భీమ న్న చిత్ర పటానికి అసోసియేట్ ప్రెసి డెంట్ స్వర్ణాంబ,ట్రెజరర్ జె న్నే కుల్లాయిబాబు పూల మాలవే సి నివాళులర్పించారు. సెక్రటరీ రామ్ మోహన్ మాట్లాడుతూ భీమన్న తూ ర్పుగోదావరి జిల్లా మామిడి కుదురు గ్రామంలో ఓ హరిజ న కుటుంబంలో జన్మిం చారు.నాగమ్మ,పుల్లయ్య ఇతని తల్లిదండ్రులు. వీరికి పంచ పాం డవులు వలె ఐదుగురు మగ పిల్లలు,ఒక ఆడ పిల్ల జన్మించిం ది.ఈయన బి.ఎ.బి.ఎడ్ వరకు చదివి ఉపాధ్యాయుడుగా పని చేశారు.ఈయన రచయితగా సు మారు గా 70 పుస్తకాలు వ్రాశా రు.వీరి రచనలలో గుడిసెలు కా లిపోతున్నాయి కవితా సంపుటి కి 1975 లో కేంద్ర సాహిత్య పుర స్కారం లభించింది అని ట్రెజరర్ జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అ బూబాకర్,అసోసియేట్ ప్రెసిడెం ట్ స్వర్ణాంబ,ట్రెజరర్ జెన్నే కుల్లా యి బాబు,షైక్షావలి,నారాయణ రెడ్డి, చెన్నారెడ్డి,నారాయణ శెట్టి, గోవిందప్ప,శామ్యూల్,ఆది నారా యణ,మద్దులేటి,నర సింహులు మొదలగువారు పాల్గొన్నారు.

## నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19:** చిత్రావతి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పుట్టపర్తి తాసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు, కర్ణాటక ఎగువ ప్రాంతం మైన భాగేపల్లి తాలూకా పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల కు బాగేపల్లి వద్ద గల పరుగోడు డ్యాము నిండి చిత్రావతి నది ఉధృతంగా ప్రవహిస్తుందని అందుచేత పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి, గువ్వలగుట్టపల్లి, సుబ్బరాయునిపల్లి, గ్రామాల ప్రజలు చిత్రావతి నది పరివాహక ప్రాంతాలకు వెళ్ళరాదని సూచించారు, పెడపల్లి వద్ద గంగంపల్లి, గంగిరెడ్డిపల్లి తైదర



గ్రామాలకు వెళ్ళు రహదారి లో నీటి ఉధృతి తగ్గేంత వరకు నదిని దాటరాదని సూచించారు. అదేవిధంగా పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కోవెలగుట్టపల్లి, రాయలవారిపల్లి, యనమల పల్లి గ్రామాల ప్రజలు పిల్లలను వృద్ధులను చిత్రావతి నది పరివాహక ప్రాంతాలకు వెళ్ళనివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు, రాయలవారిపల్లి చిత్రావతి బ్రిడ్జి సమీపంలో నీటి ఉధృతి తగ్గేంతవరకు నది నీ దాటరాదని సూచించారు. అంతేకాక పుట్టపర్తి మండల పరిధిలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉండాలని ఆయన సూచించారు.

## రాయచోటి నియోజకవర్గం రైతులకు శుభవార్త

### - సీఎం చంద్రబాబును కలిసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**అమరావతి , అన్నమయ్య బ్యూరో, సెప్టెంబర్ 19 :** రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని అసెంబ్లీ లో మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీనివాసపురం మండిపల్లి నాగిరెడ్డి హంద్రీ మెయిన్ కెనాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రికి మంత్రి వినతి పత్రం అందజేశారు.

**25 వేల ఎకరాలకు సాగునీటి లాభం**

ఈ ఆయకట్టు నిర్మాణం పూర్తయితే రాయచోటి, చిన్నమండెం,



సంబేపల్లి మండలాల్లోని 25 వేల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాల నిల్వలు పెరుగుతాయని మంత్రి వివరించారు.

**త్వరలో ప్రారంభం కానున్న రూ.450 కోట్ల నిర్మాణ పనులు**

హంద్రీ-నీవా మెయిన్ కెనాల్ ఫేజ్-1లో భాగంగా రూ.450 కోట్ల నిర్మాణ పనులకు త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రిని మంత్రి కోరారు.

**సీఎం హామీ** ఈ అంశంపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , హంద్రీ%-%నీవా మెయిన్ కెనాల్ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రికి హామీ ఇచ్చారు.

## సీనియర్ బాలుర వాలీబాల్ విన్నర్ ముత్తుకూరు

**పెద్దపంజాణి సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరసనపల్లి వేదికగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి వాలీబాల్ పోటీలు అండర్ 14, అండర్ 17 బాలుర మరియు బాలికల విభాగంలో పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమరనాథ్ మాట్లాడుతూ పిల్లలు ఆటల్లో మంచిగా రానించి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించాలన్నారు. మండలంలో వివిధ పాఠశాలల నుండి మొత్తం 33 జట్లు అన్ని విభాగాల్లో పాల్గొన్నాయి. సీనియర్ బాలుర వాలీబాల్ విజేత ముత్తుకూరు జట్టు, రన్నర్ అమ్మరాజుపల్లి జట్టు, సీనియర్ బాలికల వాలీబాల్ విన్నర్ ఎంజెపిపిపి, రన్నర్ కరస నపల్లి ఉన్నత పాఠశాల జట్టు, జూనియర్ బాలుర వాలీబాల్ విన్నర్ నేలపల్లి ఉన్నత పాఠశాల జట్టు, రన్నర్ అమ్మరాజుపల్లి ఉన్నత పాఠశాల జట్టు, జూనియర్ బాలికల వాలీబాల్ విన్నర్



నేలపల్లి జట్టు, రన్నర్ శంకర్రాయలపేట జట్టు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పీడీలు చంద్రశేఖర్, అమర్, రెడ్డమ్మ, ప్రసూన, సోము, అన్నాదురై, షఫీ, రమణ, దుర్గ, శ్రీధర్, నాని, శేషు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### - అధికారులతో కలిసి స్మార్ట్ కార్డుల పంపిణీలో పాల్గొన్న కూటమి నేతలు

**తంబళ్లపల్లి సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19:** తంబళ్లపల్లె మండలంలో అన్ని చౌక దుకాణాలలో శుక్రవారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ప్రారంబమైంది. రేషన్ డీలర్లు కార్డు దారుల నుంచి ఈ-కేవైసీ చేసుకుని స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని రేషన్ షాప్ నం.37లో డీలర్ దిల్షాద్ తో కలసి మాజీ జెడ్పీటీసీ రామచంద్ర, టీడీపీ మండల బీసీ నేత పురుషోత్తం,



మండల వికలాంగ అధ్యక్షులు రామాంజులు, సోమశేఖర్, సుభాష్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేసారు. మండలంలో 11900 కార్డులకు గాను 11,823 స్మార్ట్ రేషన్ కార్డులు వచ్చాయని తహసీల్దార్ శ్రీనివాసులు, సివిల్ సప్లైస్ డీటీ చాణక్య తెలిపారు. స్మార్ట్ కార్డుల్లో ఏమైనా మార్పులు, చేర్పులు, తప్పొప్పులు ఉంటే సచివాలయాల్లో వారి వారి గ్రామ సంప్రదించాలని కోరారు.

## రోడ్డెక్కిన అన్నదాతలు

**రామకుప్పం - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 19:** విమానాశ్రయం, హంద్రీనీవా కాలువ, గ్యాస్ పైపులను కోసం బంగారు పంటలు పండే భూములను ప్రభుత్వానికి ఇచ్చామని ప్రస్తుతం ఉన్న భూములను పరిశ్రమలకు ఇచ్చే ప్రసక్తి లేదని అన్నదాతలు రోడ్డెక్కారు వివరాలు ఇలా ఉన్నాయి. రామకుప్పం మండలం మనేంద్రగ్రామ పంచాయతీకి చెందిన రైతులు మనేంద్ర సచివాలయం ఎదురుగా, వ్యవసాయ పొలాల్లో ధర్నా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికైనా స్పందించి తమ భూములను తమకు దక్కే విధంగా చూడాలని తమ నుంచి భూములను లాక్కొని ఇతరులకు ఇవ్వకూడదని వారు కోరారు ఎవరికి పడితే వారు వచ్చి తమ భూములలో డ్రోన్ లు ఎగరవేసి ఇది నా భూమి రైతులకు చెప్పడంతో రైతులు దిక్కు తోచక ఆందోళనకు దిగారు. పరిశ్రమల కోసం 600 ఎకరాల భూములు కావాలని ప్రభుత్వం ఆదేశించింది. దానితో మనేంద్ర చుట్టుపక్కల గ్రామాలలో పొలాలలో డ్రోన్లు ద్వారా రైతులకు ఏమాత్రం సమాచారం ఇవ్వక సర్వే చేపట్టారు. ఇది చాలా దారుణమని, కనీసం రైతులమైన తమ తాతల కాలం నుంచి అనుభవిస్తున్న భూములలో నేడు ఎవరో వచ్చి ఈ భూములు వదిలేయాలని చెప్పడం చాలా బాధిస్తుందని, ఈ భూములను వదిలితే తమకు జీవనాధారం లేకపోతుందని వేరే ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు కోసం ప్రయత్నించాలని వారు కోరారు. ఆందోళన జరుగుతున్న ప్రాంతానికి రామ కుప్పం పోలీసులు చేరుకొని రాకపోకలకు ఇబ్బంది పెట్టరాదని రైతులకు సూచించారు.